ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.22.08.2025 సమయం 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు మొదలైన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాల్లో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నారు.
2. రైతులకు సరిపడా ఎరువులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
3. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పోడు రైతులను ఆదుకుని, జీవో నెంబర్ 49 ను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని BJP డిమాండ్ చేసింది.
4. రాష్ట్రంలో నేడు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పసుపు హెచ్చరిక జారీ చేసింది.

పనుల జాతర లీడ్

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో రెండో విడత పనుల జాతర కార్యక్రమం ఈ రోజు ప్రారంభమైంది. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆద్వర్యంలో గత ఏడాది నిర్వహించిన పనులను మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు ప్రారంభోత్సవాలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పనుల జాతర కింద చేపట్టే పనులకు శంకుస్థాపనలు చేశారు. కాగా ఈ సారి రాష్ట్ర వ్యాప్తంగా 2 వేల 198 కోట్ల రూపాయిలతో లక్షకు పైగా పనులను చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. గ్రామాలలో ప్రజలకు ఉపాధి కల్పనతో పాటూ ప్రగతి సాధన పనుల జాతర ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

(MSL)

పనుల జాతర -వరంగల్ జిల్లా

రాష్ట్రంలోని రోడ్లు, గ్రామీణ ప్రాంతాల సమస్యలను రెండో విడత పనుల జాతర కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నేడు పనుల జాతర లో భాగంగా హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసి, వీర్లగడ్డ తండా లో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతుూభవిష్యత్తు లో గ్రామాల్లో పూర్తిగా ప్రజా సమస్యలు తీరేలా ప్రభుత్వ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

(సౌండ్ బైట్ – పొన్నం ప్రభాకర్)

(పీటీసీ, వరంగల్)

పనుల జాతర-పరకాల

పనుల జాతర కార్యక్రమం ద్వారా హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలో పరకాల నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ పనుల పూర్తి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్టు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఈరోజు నడికుడ మండలం కంటాత్మకూరు గ్రామంలో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు.

(వరంగల్ జిల్లా పి టి సి)

సిరిసిల్ల-పనుల జాతర

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 260 గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర ప్రారంభమైంది. పనుల జాతరను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.

(పీటీసీ, సిరిసిల్ల)

జగిత్యాల జిల్లా-పనుల జాతర

జగిత్యాల జిల్లాలోని 385 గ్రామాల్లో పనుల జాతరకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ ఆకాశవాణితో తెలిపారు.

(పీటీసీ, జగిత్యాల)

పొన్నం-సిద్ధి పేట

రైతులకు సరిపడా ఎరువులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు పనుల జాతర కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం కట్కూరు గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో అంగన్వాడీ భవన నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం గొల్లకుంట గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కన్నపేట ఎరువుల కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కడి రైతులతో మాట్లాడారు.

(సౌండ్ బైట్ పొన్నం ప్రభాకర్)

(సిద్ధిపేట)

భట్టి

నల్గొండ జిల్లాలోని దామరచర్ల యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అందజేస్తున్నారు. హైదరాబాద్ ప్రజా భవన్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. జూనియర్ అసిస్టెంట్లు, ప్లాంట్ అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినేట్, హౌజ్ కీపర్లుగా ఎంపికైన వాళ్లకు ఈ పత్రాలు అందజేస్తున్నారు.

ఎం.ఎస్.ఎల్

BJP-పోడు:

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పోడు రైతులను ఆదుకోవాలని, జీవో నెంబర్ 49 ను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని BJP డిమాండ్ చేసింది. ఇందుకోసం గత 5 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కు సంఘీభావంగా బీజేపీ శాసన సభ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో ఒక కమిటీని ఆ పార్టీ ఏర్పాటు చేసింది. కాగా, పోడు రైతుల విషయంలో గత BRS ప్రభుత్వ వైఖరినే ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వం కూడా అనుసరిస్తోందని BJP రాష్ట్ర అధ్యక్షుడు N రామచందర్ రావు ఒక ప్రకటనలో ఆక్షేపించారు. GO 49 ద్వారా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాను టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించడంతో 339 గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు.ఇలా ఉండగా, చేవెళ్ల నియోజకవర్గం – ఖానాపూర్ గ్రామంలో రాంచందర్ రావు ఈ ఉదయం పత్తి పొలంలో రైతులతో ముఖాముఖి మాట్లాడారు. విత్తనాలు, యూరియా, క్రిమి సంహారాలు సహా పలు అంశాలపై ఎకరానికి రైతులకు వస్తున్న ఖర్చు గురించి అడిగి తెలుసుకున్నారు.

(MSL)

యూరియా- మాజీ మంత్రి ఎర్రబెల్లి

రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. గత ప్రభుత్వం ఆరు నెలల ముందే ఎరువులు నిల్వ చేసి కొరత లేకుండా చూసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. తక్షణం రైతులకు యూరియా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ రోజు హన్మకొండ జిల్లా హసన్పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోడౌన్ కు సందర్శించి అక్కడి రైతులతో మాట్లాడారు.

(వరంగల్ జిల్లా పి టి సి)

BJP-HYDERABAD:

BJP రాష్ట్ర నాయకులను, కార్యకర్తలను గృహ నిర్బంధం చేయటాన్ని ఆ పార్టీ తీవ్రంగా ఖండించింది. సేవ్ హైదరాబాద్ పేరిట ఆ పార్టీ హైదరాబాద్ లోని సచివాలయం వద్ద ఈ రోజు నిరసన కార్యక్రమానికి పిలుపు నివ్వటంతో, పోలీసులు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ తోపాటు పలువురు కార్పొరేటర్లు నాయకులను అక్రమంగా గృహ నిర్బంధం చేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో నిరసన తెలిపారు.

(MSL)

జగిత్యాల నమో డ్రోన్ దీది - బైట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమో డ్రోన్ దిదీ పథకం జగిత్యాల జిల్లాలో అమలు చేయడం కోసం జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ పథకం లబ్ధిదారులకు ప్రాజెక్టు ఖర్చులో 80 శాతం వరకు కేంద్ర ఆర్థిక సబ్సిడీ లభిస్తుందని లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ కుమార్ ఆకాశవాణితో తెలిపారు.

(సౌండ్ బైట్ లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ కుమార్)

(జగిత్యాల జిల్లా పీటీసీ)

ఖమ్మం-మిరప

రాష్ట్రంలో మరో 11 ఉద్యాన ఉత్పత్తులకు భౌగోళిక గుర్తింపు పొందేందుకు కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం సన్నాహాలు చేస్తోంది. వీటిలో ఖమ్మం జిల్లాకు చెందిన తేజ మిరప కూడా ఉంది. జిల్లాలో అత్యధికంగా సాగు చేస్తున్న ఈ రకం మిరప వివిధ దేశాలకు ఎగుమతి అవుతోంది. జిల్లా రైతులు తేజ మిర్చి ప్రయోగాత్మకంగా సాగు చేయగా దిగుబడి భారీగా పెరిగింది. దీనిపై మా ప్రతినిధి ఫణి కుమార్ అందిస్తున్న మరిన్ని వివరాలు...

(సౌండ్ బైట్)

(పీటీసీ, ఖమ్మం)

మహబూబాబాద్-జిల్లా ఉద్యావన

రైతులు పంట మార్పిడితో పాటు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు కూరగాయలు, ఆకుకూరలు పండించి అధిక లాభాలు పొందవచ్చని మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న ఆకాశవాణితో తెలిపారు.

(బైట్ ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న )

(పీటీసీ, మహబూబాబాద్)

వాతావరణం

రాష్ట్రంలో నేడు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాదు వాతావరణ కేంద్రం తెలిపింది. మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ బాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని పసుపు హెచ్చరిక జారీ చేసింది.

(డెస్క్)

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.